ఘనంగా "గ్యాంగ్ స్టర్" మూవీ టీజర్ లాంచ్

హైదరాబాద్, జూన్27(కెరటం ప్రతినిధి)

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్ లో రవి, నరసింహా సమర్పణలో ఈ చిత్రానికి కొరియోగ్రఫీ, ఎడిటింగ్, ఫైట్స్ అందించడమే కాదు నిర్మిస్తూ దర్శకత్వం వహించారు చంద్రశేఖర్ రాథోడ్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న గ్యాంగ్ స్టర్ సినిమా ఆగస్టులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ – రెండు గ్యాంగ్స్ మధ్య వార్ ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్ చేశాడు. ప్రతి సీన్ రిచ్ గా ఉంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్ స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది. అన్నారు. నటుడు అడ్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు చంద్రశేఖర్ గారికి థ్యాంక్స్. 24 గంటలు కష్టపడేంత ప్యాషన్ సినిమా మీద ఉన్న వ్యక్తి ఆయన. ఈ సినిమా బిగ్ హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. రజాకార్ మూవీ డైరెక్టర్ యాట సత్యనారాయణ మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ మూవీ టీజర్ చూసి ఎడిటర్ బాగా కట్ చేశాడు అని చెప్పాను. ఎడిటర్ కూడా చంద్రశేఖర్ చేశాడని తెలిసి ఆశ్చర్యపోయా. టీజర్ లోని సీక్వెన్స్ ఒకటి నన్ను బాగా ఇంప్రెస్ చేసింది. ఇది స్టార్స్ లేరు కాబట్టి చిన్న సినిమా అంటున్నారు గానీ ఇది కంటెంట్ పరంగా పెద్ద సినిమా. దర్శకుడిగా, నిర్మాతగా, రచయితగా, స్టంట్స్, కొరియోగ్రాఫర్ గా చంద్రశేఖర్ సక్సెస్ అయ్యాడు. ఇక ఏ క్రాఫ్ట్ లో ముందుకు వెళ్లాలో తానే నిర్ణయించుకోవాలి. అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ చూసి నేను డిస్ట్రబ్ అయ్యాను. అంత బాగుంది టీజర్. కల్కి సినిమా మనం థియేటర్ లో చూస్తున్నాం. అందులోని ఓ ఆరు నిమిషాలు ఎలా ఉంటుందో అంత పవర్ ఫుల్ కంటెంట్ గ్యాంగ్ స్టర్ టీజర్ లో చంద్రశేఖర్ రాథోడ్ చూపించాడు. మంచి టీమ్ తో ఈ సినిమా చేసిన

చంద్రశేఖర్ లాంటి వాళ్లు నిజంగా ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకోవాలి. వీళ్లు ఇండస్ట్రీకి అవసరం, ప్రేక్షకులకు కూడా అవసరం. గ్యాంగ్ స్టర్ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ కాశ్వీ కాంచన్ మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు చంద్రశేఖర్ గారికి థ్యాంక్స్. 24 గంటలు కష్టపడేంత ప్యాషన్ సినిమా మీద ఉన్న వ్యక్తి ఆయన. ఈ సినిమా బిగ్ హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. రజాకార్ మూవీ డైరెక్టర్ యాట సత్యనారాయణ మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ మూవీ టీజర్ చూసి ఎడిటర్ బాగా కట్ చేశాడు అని చెప్పాను. ఎడిటర్ కూడా చంద్రశేఖర్ చేశాడని తెలిసి ఆశ్చర్యపోయా. టీజర్ లోని సీక్వెన్స్ ఒకటి నన్ను బాగా ఇంప్రెస్ చేసింది. ఇది స్టార్స్ లేరు కాబట్టి చిన్న సినిమా అంటున్నారు గానీ ఇది కంటెంట్ పరంగా పెద్ద సినిమా. దర్శకుడిగా, నిర్మాతగా, రచయితగా, స్టంట్స్, కొరియోగ్రాఫర్ గా చంద్రశేఖర్ సక్సెస్ అయ్యాడు. ఇక ఏ క్రాఫ్ట్ లో ముందుకు వెళ్లాలో తానే నిర్ణయించుకోవాలి. అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ మాట్లాడుతూ – గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ చూసి నేను డిస్ట్రబ్ అయ్యాను. అంత బాగుంది టీజర్. కల్కి సినిమా మనం థియేటర్ లో చూస్తున్నాం. అందులోని ఓ ఆరు నిమిషాలు ఎలా ఉంటుందో అంత పవర్ ఫుల్ కంటెంట్ గ్యాంగ్ స్టర్ టీజర్ లో చంద్రశేఖర్ రాథోడ్ చూపించాడు. మంచి టీమ్ తో ఈ సినిమా చేసిన

నటీనటులు -	చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్, అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు
టెక్నికల్ టీమ్	
సమర్పణ -	రవి అండ్ నరసింహా
బ్యానర్ -	వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్
కెమెరామెన్..	జి.ఎల్ బాబు
కో డైరెక్టర్..	విజయ్ సారధి
పీఆర్ఓ -	శ్రీపాల్ చొల్లేటి
ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత దర్శకత్వం-	చంద్రశేఖర్ రాథోడ్

చంద్రశేఖర్ కు సక్సెస్ దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ – సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ లో డీఎఫ్ టీ కోర్స్ చేశాను. కొన్ని షార్ట్ ఫిలిం‌స్ చేసిన తర్వాత నాలుగేళ్ల కిందట ఈ మూవీ స్టోరీ డెవలప్ చేశాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా వర్క్ చేసుకుంటూ వచ్చాం. మనం ఏదైనా బలంగా అనుకుంటే జరిగి తీరుతుంది అనేందుకు గ్యాంగ్ స్టర్ సినిమా ఎగ్జాంపుల్. మాకు ఫిలిం మేకింగ్ లో ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. అయితే ఎలాగోలా, ఎవరో ఒకరి ద్వారా అవి సాల్వ్ అయ్యేవి. ఈ రోజు మా ఈవెంట్ కు ఇంతమంది పెద్దలు వచ్చి బ్లెస్ చేయడం కూడా నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. సినిమా టైటిల్స్ లో నాలుగైదు పేర్లు నావే ఉండాలని నేను అనుకోలేదు. డబ్బులు లేక ఫైట్స్, ఎడిటింగ్, కొరియోగ్రఫీ నేనే చేసుకున్నా. గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ ను విజయేంద్రప్రసాద్ గారికి చూపించాను. ఆయన హగ్ చేసుకుని టీజర్ బాగుందంటూ ఆశీర్వదించారు. నా ముందే దిల్ రాజు గారికి ఫోన్ చేసి గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ చూశాను బాగుంది మీరూ చూడండి అని అడిగారు. ఏడాదిన్నరగా దిల్ రాజు గారిని కలిసేందుకు నేను ప్రయత్నించినా కానిది విజయేంద్రప్రసాద్ గారి ఒక్క ఫోన్ తో అయ్యింది. దిల్ రాజు గారు టీజర్ చూసి బాగుందన్నారు. వారి సంస్థలో మా సినిమా రిలీజ్ కావాల్సిఉంది. వారి టీమ్ చూసి డిసైడ్ చేయబోతున్నారు. రేపు రాజమౌళి గారు కూడా మా సినిమా టీజర్ చూస్తారని ఆశిస్తున్నా. త్వరలోనే మీ ముందుకు మా గ్యాంగ్ స్టర్ సినిమాను తీసుకు రాబోతున్నాం. కల్కితో పాటు మా మూవీ టీజర్ కొన్ని థియేటర్స్ లో ప్లే చేస్తున్నాం. కల్కి మూవీ వెయ్యి కోట్ల వసూళ్లు సాధించాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బోగేంద్ర గుప్తా, డైరెక్టర్ డాక్టర్ కాజా, డిస్ట్రిబ్యూటర్ అచ్చిబాబు ఎం అతిథులుగా పాల్గొన్నారు.

'మంథన్' విద్యార్థుల ఔదార్యం

హైదరాబాద్, జూన్27(కెరటం ప్రతినిధి)

'మంథన్' విద్యార్థులు ఔదార్యం ప్రదర్శించారు. ఒక వైపు విద్యనభ్యసిస్తూ.. ఇంకోవైపు సేవా భావంతో అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలోని కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రాజెక్ట్ ప్రజ్ఞా పేరుతో విద్యా వ్యాప్తి కార్యక్రమం చేపట్టారు. కేంబ్రిడ్జ్ బోర్డులోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పది మంది, ఉపాధ్యాయులు ఐదుగురు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, సైన్స్, గణితం, శారీరక విద్య (పీఈ) బోధనపై దృష్టి సారించారు. బోధన అంచనా కోసం ప్రీ, పోస్ట్ సెషన్ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ పాఠశాలలో ఉన్న విద్యార్థుల కోసం స్టేషనరీ కిట్‌లు, నోట్‌బుక్‌లు, బోధనా సామగ్రి విరాళంగా అందించారు. విద్యార్థులలో పఠనాభివృద్ధి పెంపొందించడమే లక్ష్యంగా గ్రంథాలయం కోసం వివిధ సబ్జెక్టులు, జానర్‌లలో అనేక పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఐఎస్పీ మద్దతుతో దీనిని చేపట్టామన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం, సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని అందించడం మాకెంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మంథన్ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనమని, సాధ్యమైనంత వరకు సహకరిం చమని ప్రోత్సహిస్తున్నానని తెలిపారు. ప్రతి బిడ్డ మన దేశ భవిష్యత్తు అని మనం గుర్తించాలన్నారు. సమాజానికి అర్థమైన పౌరులుగా మారడానికి ప్రతి ఒక్కరికీ న్యాయమైన అవకాశం ఉండేలా చూడటం మన కర్తవ్యమని పేర్కొన్నారు.

బిగ్ బాస్ ఓటీటీ త్రీలో

తెలుగు కుర్రాడు సాయి కేతన్ రావు

- ఈ షోకు అనిల్ కపూర్ హెూస్ట్

హైదరాబాద్, జూన్27(కెరటం ప్రతినిధి)

'బిగ్ బాస్' ఈ షో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. భాషతో సంబంధం లేదు. ఏ భాషలోనైనా సూపర్ హిట్టే. అయితే, బిగ్ బాస్ ఓటీటీ త్రీ ఇప్పుడు హిందీలో వస్తుంది. ఈ షోను అనిల్ కపూర్ హెూస్ట్ చేస్తున్నారు. ఈ షోలోకి తెలుగు కుర్రాడు సాయి కేతన్ రావు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. అభిమానులను, వీక్షకులను ఉర్రూతలూగిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అబ్బురపరిచారు. ఇది జియో సినిమాలో ప్రసారం అవుతుంది. అయితే, స్టార్ ప్లస్‌లో 'మెహందీ హై రచ్నే వాలీ', పాపులర్ సిరీస్ 'ఇమ్లీ' వంటి టెలివిజన్ డ్రామాలలో తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు.

టెలివిజన్‌లో బహుముఖ పాత్రలతో ఎంతో మంది అభిమానుల ఫాలోయింగ్‌తో సాయి కేతన్ రావు బిగ్ బాస్ హౌస్‌లో తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. డ్యాన్స్, నటనతో పాటు వినోదం పంచడంలో కూడా దిట్టే.



ఉత్సాహం, సానుకూల దృక్పథంతో బిగ్ బాస్ హౌస్ సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నారు.

మెహందీ హై రచనావాలీ, చమ్మీ, ఇమ్లీలలో ఆకర్షణీయమైన పాత్రల ద్వారా మిలియన్ల మంది టీవీ సీరియల్ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సాయి కేతన్ రావు మాట్లాడుతూ దేశ, విదేశాలలో చాలా మంది అభిమానులు ఉన్నారన్నారు. బిగ్ బాస్ ఓటీటీ 3 హౌస్‌లో సహజంగా ఉంటానన్నారు. అందరితో స్నేహం చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. టీవీలో నా మూడు షోలు ప్రేక్షకులను బాగా ఆకర్షించాయన్నారు. టీఆర్పీలు అగ్రస్థానానికి చేరుకున్నాయన్నారు. ఆ విజయాలు తర్వాత నా అభిమానులను ఆశ్చర్యపరిచేందుకు, సంతృప్తి పరచడానికి ఏదో ఒకటి చేయాలనుకున్నానని తెలిపారు. బిగ్ బాస్‌లోకి నా ప్రవేశం, నేను పోషించే పాత్రలకు భిన్నంగా ఉంటుందన్నారు. సాయి కేతన్‌రావు ఎలా ఉంటాడో స్వయంగా చూస్తారన్నారు. నా సహజసిద్ధమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆశపడుతు న్నానని చెప్పారు. విభిన్నమైన ప్రేక్షకులను చేరుకునేందుకు బిగ్ బాస్ కంటే మెరుగైన వేదిక మరొకటి లేదన్నారు. నేను పోషించిన పాత్రలను అధిగమించి, అసలైన సాయి కేతన్‌రావు బలంగా రావడానికి ఒక అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు.